క్లుప్తంగా

నేడు వాసవి అమ్మవారి జన్మదినోత్సవం



మాచర్ల: ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవం సందర్భంగా పట్టణంలోని పాత మాచర్లలో వేంచేసియున్న వాసవి మాతకు ఆలయ కమిటీ అధ్యక్షుడు చందోలు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ప్రత్యేక పూజలో 102 గోత్రాల కన్యల చే పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు.

ఒత్తుల అలంకరణలో వాసవీ అమ్మవారు

పిడుగురాళ్ల: పట్టణంలోని జానపాడు రోడ్డులో గల వాసవీ అమ్మవారి జన్మదినం సందర్భంగా 9వ రోజు అమ్మవారిని ఒత్తుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

నేడు శ్రీ వాసవి అమ్మవారి జన్మదిన వేడుకలు

రెంటచింతల: స్థానిక శ్రీ వాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారి 4640వ జన్మదిన వేడుకలను ఆదివారం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం చైర్మన్ కట్టమూరి వెంకట నాగేశ్వరరావు తెలిపారు. శనివారం దేవస్థానంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రేష్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉదయం గం. 5లకు సుప్రభాత సేవ, గం.5.30 అమ్మవారి దేవస్థానంలో లలిత విష్ణుసహస్త్రనామ పారాయణము, గం.6 లకు పతాక ఆవిష్కరణ, గం. 10లకు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పాలాభిషేకం, 102 మంది మహిళలచే కుంకుమ పూజ జరుగుతుందన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో దేవస్థానాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీవెనలు పొందాలని కోరారు.

దేవాలయానికి విరాళం



కారెంపూడి: స్థానిక వినుకొండ రోడ్డు పక్కన నిర్మాణంలో ఉన్న గంగమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి కారెంపూడికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు సూరె ఆంజనేయులు, ఆయన కుమారుడు అనిల్‌లు రూ.51 వేల విరాళం చెక్కును ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న చల్లా వీర్ల వరప్రసాదరావుకు శనివారం అందించారు. ఇప్పటికే సుమారు రూ. కోటి రూపాయల పైగా ఖర్చుతో ఆలయ నిర్మాణం జరిగింది. నిర్మాణ పనులు తుది దశకు చేరుకుంటున్న సమయంలో నిధులు లేక పనులు నత్తనడకన జరుగుతున్న తరుణంలో ఆంజనేయులు ఆలయ నిర్మాణానికి చేయూత అందించడం పట్ల యాదవ సంఘం నాయకులు ఆంజనేయులుకు ధన్యవాదాలు తెలిపారు.

ఉత్తమ సేవలతోనే సమాజంలో గుర్తింపు

జడ్జి మధుబాబు



మాచర్ల: కరోనా కష్ట కాలంలో వందలాది కేసులు పెండింగ్ పడగా అటువంటి కేసులను వెంటనే ప్రజలకు, కక్షిదారులకు మేలు చేసిన మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి సీ మధుబాబు సేవలు ఎంతో ప్రశంసనీయమని పలువురు బార్ అసోసియేషన్ నాయకులు కొనియాడారు. శనివారం పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో మధుబాబు దంపతులకు వీడ్కోలు సభను అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు సీహెచ్ నాగిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, భవనం వెంకట నర్సిరెడ్డి, ఎపిపి రవీంద్ర, ఎజిపి జీవి, మాజీ ఎజీపీ బాలజోజి, రామనాయక్‌ల ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాలంలో జడ్జి మధుబాబు లోక్‌అదాలత్, చట్ట అవగాహన కల్పించే సదస్సులను ఆయా గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కలిప్పించారు. ఆయా గ్రామాల్లో కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి యువత పక్కదారి పట్టకుండా ఉండటం, గ్రామంలో ఘర్షణ వైఖరి మానుకోవాలని హితవు చెబుతూ ఆయన న్యాయవాదులతో కలిసి వివిధ చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అడిషినల్ జడ్జి శారదాదేవి, న్యాయవాద సంఘ నాయకులు పులిమెల రామారావు, కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, కేశం శ్రీనివాసరావు, కెనడి, భీమా నరసింహారావుతో పాటు పలువురు జడ్జి దంపతులను శాలువా, పుష్ప గుచ్ఛాలతో సత్కరించారు.

విద్యార్థులకు ఆటలపోటీలు

పిడుగురాళ్ల: పట్టణంలోని సంద్రపాలెం 19వ వార్డులోని, శ్రీనివాస కాలనీలో ఎంపీపీ పాఠశాల పరిధిలోని సీజనల్ హాస్టల్ విద్యార్థినీ, విద్యార్థులకు ఆటల పోటీలను శనివారం నిర్వహించారు. గెలపొందిన విద్యార్థులు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు.

నేటి నుంచి నరసింహస్వామి ఉత్సవాలు

- పల్నాటి యాదాద్రి నరసింహస్వామి ప్రతిష్ట మహోత్సవం
- వారం రోజుల పాటు ప్రత్యేక అభిషేకాలు, హోమాలు
- ఏర్పాట్లు పూర్తి చేస్తున్న ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు



ప్రారంభానికి సిద్ధమైన నరసింహ స్వామి దేవాలయం



హోమాలు నిర్వహించేందుకు సిద్ధంచేసిన మండపం

గురజాల : పల్నాటి ప్రజల ఆరాధ్య దైవం శ్రీ భూ సమేత నరసింహస్వామి నూతన దేవాలయం ప్రతిష్ట మహోత్సవం నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గురజాల నగర పంచాయతీ జంగమహేశ్వరపురంలో మే 4వ తేదీన దేవాలయం ప్రతిష్ట మహోత్సవం నిర్వహించేందుకు సిద్ధం చేశారు. స్వస్తిశ్రీ చంద్రమానేన శ్రీ శోభకృత్ నామ సంవత్సర వైశాఖ శుద్ద చతుర్థశి చిత్తా నక్షత్ర యుక్త వృషభ లగ్న పుష్కరాంశము నందు స్వామి వారి ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

నేటి నుంచి కార్యక్రమాలు...

మొదటి రోజు ఏప్రిల్ 30వ తేదీన మంగళ వాయిద్యాలు, సుప్రబాతము వేదస్వస్తి, గ్రామ ప్రదక్షిణ, విశ్వక్సేన పూజ, పుణ్యాహావాచనం, స్నపన విధి, అఖండ స్థాపన , రక్షా బంధనము, దీక్షా స్వీకరణ, నీరాజన మంత్రపుష్పములు, సాయంత్రం వేళ వాస్తు పూజ, హోమము, మృత్సంగ్రహణము, అంకురారోహణము, అగ్ని ప్రతిష్ఠాపన మహాకుంభ చక్రాబ్జ మండలారాధనలు, సుదర్శన నారసింహ హోమములు, నీరాజన మంత్రపుష్ప జరుగును.

రెండవ రోజు మే 1వ తేదీన విశ్వక్సేన పూజ, పేణ్యావహచనము, పంచగవ్యాధివాసము, ద్వాదశ కలశ స్నపనము, నిత్యహోమములు, కుంభార్చన, యాగశాల బలిహరణము, నీరాజన మంత్రపుష్పములు, సాయంత్రం వేళ చతుర్వేద పారాయణము, ద్రవిడ ప్రభంధ పారాయణము, మంత్రపుష్పము

మూడవ రోజు మే 2వ తేదీన సుప్రభాత సహస్రనామ పారాయణము, వేద పఠనము, విశ్వక్సేన పూజ, పుణ్యావాహచనము, స్నపన తిరుమంజనములు, పంచామృతాల అభిషేకాలు, నీరాజన మంత్రపుష్పము.

4వ రోజు మే 3వ తేదీన వేదపఠనము, ప్రభూతబలిహరణము, మూలమంత్ర హోమములు, ద్వాదశ కలశ సప్తనదీజల, క్షీరాధివాసము, అధివాస వరుణ హోమము, అష్టకుంభపూజ, బలిగజ్జలు, నీరాజన మంత్రపుష్పము, విశేష పూజలు

5వ రోజు మే 4వ తేది సుప్రభాతము, చతుర్వేద పారాయణములు, దశాంశ పుష్పాంజలి, యంత్ర పూర్ణాహుతి, నారాయణ హోమములు, గర్తయంత్ర, ద్వజ, ధ్రువ, బింబ స్థాపనలు, పరివార ఆళ్వార్ల స్థాపన లు, మహా పూర్ణాహుతి, కుంభాభిషేకములు, ద్రిష్టి కుంభము, మధ్యాహ్నం మహా అన్న ప్రసాద సంతర్పణ , సాయంత్రం గ్రామ భక్తబృందముచే సాంస్కృతిక కార్యక్రమాలు

6వ రోజు మే5వ తేదిన శ్రీవారి మహాశాంతి కళ్యాణ మహోత్సవము, సాయంత్రం వేళ నాదనీరాజనములు

7వ రోజు మే 6వ తేదీన సుప్రభాతం, మంగళవాయిధ్య ఘోష్టి సాయంత్రం స్వామి వారి విశేష ఆలంకరణ, వాయిధ్యముల నడుమ నృసింహ సేవ గ్రామ పురవీధుల్లో ఊరేగింపు, ఏకాంతసేవ, పవళింపు సేవతో ఈ ఉత్సవాలు ముగియనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

పెద్ద జీయర్ స్వామి వారి ఆధ్వర్యంలో

పల్నాటి యాదాద్రి భూ సమేత నరసింహస్వామి ప్రతిష్ట మహోత్సవంను పురస్కరించుకుని చేపడుతున్న పలు ప్రత్యేక పూజలు, అభిషేకాలు తిరుమల - తిరుపతి దేవస్థానముల పరమహంస పరివ్రాజక తిరుమల రామానుజ పెద్ద జీయర్ స్వామి, గోవింద రామానుజ చిన్న జీయర్ స్వామి వార్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు.

పలువురు రాక

పల్నాడు-గుంటూరు జిల్లాలో ఉన్న ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు అందరూ స్వామి వారి ప్రతిష్ట మహోత్సవానికి రానున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు.

పల్నాడు జిల్లాలో రెండవ దేవాలయం

పల్నాడు జిల్లాలో నరసింహ స్వామి వారి దేవాలయం రెండవ దేవాలయం ఇది . పల్నాడు జిల్లాలో దాచేపల్లి మండలం భట్రుపాలెం నందు లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఉన్నది. రెండవ దేవాలయం జంగమహేశ్వరపురం నందు దేవాలయం మాత్రమే .దేవాలయం ప్రతిష్టా మహోత్సవమును భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టినట్లు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు జన్మదిన వేడుకలు

దాచేపల్లి: నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం నిర్వహించారు. నారాయణపురం ఆర్అండ్‌బి బంగ్లాలో ఎంపీ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, పార్టీ మండల పట్టణ కన్వీనర్‌లు కోటా కృష్ణ, షేక్ సుభాని, మాజీ కన్వీనర్ షేక్ జాకీర్ హుస్సేన్, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్‌లు షేక్ ఖాదర్‌బాషా, విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీలు కందుల జాన్, తండా అబ్దుల్ సత్తార్, సొసైటీ అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నేడు గిరిజన గురుకుల ప్రవేశ పరీక్ష

విజయపురిసౌత్: రాష్ట్ర వ్యాప్తంగా ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల్లో ఆరో తరగతి ప్రవేశానికి ఆదివారం విజయపురిసౌత్ పీటీజీ పాఠశాలలో ఓ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ ప్రిన్సిపల్ మోహన్ తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందన్నారు. అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, హాల్‌టికెట్లు, వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసిన ఎస్టీ విద్యార్థులు కూడా నేరుగా పరీక్షా కేంద్రానికి వచ్చి అర్హత ధృవపత్రాలతో అధికారులను సంప్రదించి పరీక్ష రాయవచ్చునని అన్నారు. ఈ అవకాశాన్ని ఎస్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్ష

పిడుగురాళ్ల: పట్టణంలోని ఉన్నత పాఠశాలలో శనివారం నవోదయ పరీక్షలు జరిగాయి. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 216 మంది విద్యార్థులకు గాను 15 మంది గైర్హాజరై 201 మంది పరీక్షలు హాజరైనట్లు పాఠశాల హెచ్‌ఎం, పరీక్షా కేంద్ర చీఫ్ లింగాల ధనలక్ష్మీ తెలిపారు. అదేవిధంగా సెయింట్ ఆన్స్ పాఠశాలలో 222 మంది విద్యార్థులకు గాను 16 మంది గైర్హాజరై 206 మంది పరీక్షలు రాసినట్లు సెంటర్ చీఫ్ ఐడీ మోహన్‌రెడ్డి తెలిపారు. నవోదయ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

దాచేపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

దాచేపల్లి: నగర పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ అన్నారు. సచివాలయం 1లో నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం శనివారం జరిగింది. పలు అంశాల పై కౌన్సిల్‌లో చర్చించారు. నారాయణపురం నుంచి నడికూడి పంచాయతీ వరకు నిర్మించే రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నగర పంచాయతీలో కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని కౌన్సిల్ సభ్యులు కోరారు. వార్డుల వారీగా చేపట్టే అభివృద్ధి పనుల గురించి చైర్ పర్సన్ సుబ్బమ్మ కౌన్సిల్‌లో ప్రతిపాదిచడంతో సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. చైర్ పర్సన్ సుబ్బమ్మ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సహకారంతో నగర పంచాయతీలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ప్రజల సమస్యలను తక్షణ మే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ కోర్టు

వినుకొండ(నూజెండ్ల): స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ కోర్టును నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో నెలకొన్న భూమి తగవులు, పొలం తగవులు, హద్దుల వివాదాలు తదితర రెవెన్యూ పరిధిలోకి వచ్చే సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఈ రెవెన్యూ కోర్టును నిర్వహిస్తుందని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రెవెన్యూ కోర్టులో భూ వివాదాల ఫిర్యాదు చేసిన ఇరుపక్షాల వాదనలు విని వారికి ఉన్న భూమి హక్కు పత్రాలను పరిశీలించి ఆయా గ్రామ రెవెన్యూ రికార్డులు, వీఆర్ఓల సహకారంతో తనిఖీ చేసి వివాద పరిష్కారానికి సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

మాచర్ల: పట్టణంలోని పురపాలక సంఘం మెప్మా ప్రాజెక్టు చెందిన సభ్యులు కమిషనర్ ఈవి రమణబాబు, స్థానిక మిషన్‌మేనేజర్ ఎం సుబ్బారావుల ఆధ్వర్యంలో చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన కౌన్సిలర్లు, ప్రజలు, డ్వాక్రా మహిళలకు పంపిణీ చేశారు. ఎండాకాలం పురస్కరించుకుని మే నెల చివర వరకు ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కమీషనర్ ఈవి రమణబాబు, స్థానిక మిషన్‌మేనేజర్ ఎం సుబ్బారావులు తెలిపారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జగనన్నను ప్రజలు గుండెల్లో పెట్టుకోవాలి

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



రెంటచింతల: ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా అనేక సంక్షేమ పథకాల ద్వారా మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర ప్రజలు గుండెల్లో పెట్టుకోవాలని ప్రభుత్వ విఫ్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక మాట ఇస్తే మడమ తిప్పని మహానేత వైఎస్సార్ అడుగుజాడల్లో నడుస్తున్న సీఎం జగన్ మహిళల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అక్కాచెల్లెమ్మల కళ్ళల్లో కన్నీళ్లు కాకుండా ఆనందం చూడాలని ప్రతి సంక్షేమ పథకంలో వారికి తగిన ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 95 శాతం అమలు చేసి ప్రజలకు వాటి ఫలాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించడం జరిగిందన్నారు. పల్నాడు ప్రాంతానికి ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రతిష్టాత్మకమైన వరికపూడిసెల ప్రాజెక్టుకు సీఎం జగన్ రూ.1650 కోట్లు కేటాయించి పల్నాడు ప్రజల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేశారన్నారు. మండలంలోని కొత్తగంగరాజు పల్లిలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కూడ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడం జరిగిందని దీనిని కూడ ఆమోదించినట్లు తెలిపారు. రైతులకు నిరంతరాయంగా 9 గంటల పాటు విద్యుత్‌ను అందిస్తూ వారికి అండదండగా ఉంటూ రైతుపక్షపాతిగా నిరూపించుకున్నారన్నారు. జెట్టిపాలెం గ్రామంలో చేపట్టిన రూ.3.50 కోట్ల విద్యుత్ సబ్ స్టేషన్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్...మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పూజల రామయ్య, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, వైస్ ఎంపీపీ ఏరువ శౌరెడ్డి, సర్పంచ్ పూజల పుష్పావతిరామయ్య, ఉప సర్పంచ్ ఏరువ ప్రమీల విజయభాస్కర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర యువజన కార్యవర్గ సభ్యులు మోర్తల ఉమ తదితరులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్, లావు, పీఆర్కే చిత్రపటాలకు క్షీరాభిషేకం



మాచర్ల: పల్నాటి ప్రజల చిరకాల కోరికైన వరికపూడిసెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు సాధించడంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చూపిన చొరవ, తపన పడుతున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నర్సరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు విజయం సాధించడంఎంతో అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావులు అన్నారు. శనివారం పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో టేబుల్ అజెండాగా వరికపూడిసెల అనుమతులు సాధించిన సీఎం జగన్, లావు, పీఆర్కేలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీఎం జగన్, లావు, పీఆర్కేల చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి జే జేలు పలికారు.

ప్రతి వార్డును సమష్టిగా అభివృద్ధి చేద్దాం

మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి





మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

మాచర్ల: పట్టణంలోని వివిధ వార్డులను లక్షల రూపాయలతో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సహకారంతో కౌన్సిలర్లంతా కృషి చేసి ప్రజల సమస్యలతో పాటు శివారు ప్రాంతాల్లో మంచినీటి సమస్య పరిష్కరిద్దాం, అందరం అందుబాటులో ఉందామని మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్మన్ బోయ రఘురామిరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం, 16 నుంచి 31వ వార్డు వరకు 4వేల లీటర్ల వాటర్ ట్యాంకులను అద్దె ప్రాతిపదికన రూ. 5లక్షలు పనులను ఖరారు చేసి తీర్మానం చేశారు. 1 నుంచి 15 వరకు మంచినీటి సరఫరా, నెహ్రూనగర్‌లోని ఫైర్ స్టేషన్ వద్ద నూతన ట్రాన్స్‌ఫార్మర్లకు నిధులు మంజూరు, 3వ వార్డులోని నెహ్రూనగర్ ఎలక్ట్రిషన్, పెయింట్ పనులకు టెండర్లు ఖరారు, పట్టణంలో చలివేంద్రాల ఏర్పాటు, 26వ వార్డులో తూర్పు బావి వద్ద పంపు హౌస్ వద్ద నిధులు మంజూరు, 13 అంశాల పై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశంలో ఆయా వార్డు కౌన్సిలర్లు మదార్, సుభాని, గట్లా అరుణ కుమారితో పాటు పలువురు కౌన్సిలర్లు ఆయా ప్రాంతంలోని సమస్యలు కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ బోయ రఘురామిరెడ్డి సూచించగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఈవి రమణబాబు కౌన్సిల్‌కు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కౌన్సిలర్లు నాగుల్ మీరా, పోలా శ్రీను, ఎంఆర్ఎఫ్ రామాంజిరెడ్డి, దస్తగిరి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, షేక్ కరిముల్లా, మాచర్ల చిన ఏసోబు, మందా సంతోష్, జగన్నాథం శివయ్య, బత్తిన వేణు, సిహెచ్ అనిత, చందూ, షేక్ మస్తాన్, కో ఆప్షన్ సభ్యులు షేక్ యాసిన్, అల్లి జీవన్‌తో పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలి

వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న యెనుముల మురళీధర్‌రెడ్డి

గురజాల : ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని కలిగివుండాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గోగులపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి తిరునాళ్లను పురస్కరించుకుని వైఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాస్ఫూర్తితో ఆడితే పోటీతత్వం పెరుగుతుందన్నారు. నేటి ఓటమి రేపటి గెలుపుకు నాంది పలుకుతుందన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రతి ఒక్కరూ బాగా ఆడాలన్నారు. కార్యక్రమంలో మందపాటి రమేష్‌రెడ్డి, వేలమూరి సైదారెడ్డి, యెనుముల సైదారెడ్డి, రిక్కల వెంకటేశ్వర రెడ్డి, ముత్తన గోపిరెడ్డి, యరసాని కోటిరెడ్డి, కమిటీ సభ్యులు కసిరెడ్డి సురేష్‌రెడ్డి, ముత్తన వెంకటరెడ్డి, ములుకూరి హనిమిరెడ్డి తదితరులున్నారు.

పట్టణ అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం

మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు



కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తున్న మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు

పిడుగురాళ్ల: పట్టణ అభివృద్ధిపై కౌన్సిల్ సభ్యులంతా ఏకతాటిపై నిలబడాలని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు సూచించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రతి మున్సిపల్ కౌన్సిలర్ తమ ప్రాంతంలోని అభివృద్ధి పనుల కోసం రాజీలేని ప్రయత్నం చేయాలని సూచించారు. అలాగే పట్టణంలోని ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం కోసం ఇప్పటికే గుంటూరు బస్టాండ్ సెంటర్, ఆంధ్రాబ్యాంక్ సమీపంలో, అదేవిధంగా బస్టాండ్ ఎదురు ఆర్అండ్‌బి స్థలంలో నిర్మించేందుకు మున్సిపల్ కార్యాలయం తీర్మానంలో తీర్మానించడం జరిగింది, అయితే సెయింట్ ఆన్స్ స్కూల్‌కు సంబంధించి వారి గోడను తొలగించి వారు గోడ ఏర్పాటు చేయడం జరిగింది. దానికి గాను స్కూల్ యాజమాన్యానికి సహకరిస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడే పబ్లిక్ మరుగుదొడ్లు నిర్మిచేందుకు కౌన్సిల్ సభ్యులంతా ఏకతాటిపై నిలబెడాలని ఆయన సూచించారు. నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే గుంటూరు బస్సు సెల్టర్, ఆంధ్రాబ్యాంక్ నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాలేదు, కానీ ఆర్టీసీ బస్టాండ్ ఎదురు ఆర్అండ్‌బి స్థలంలో నిర్మించేందుకు అభ్యంతరాలు రావడం సరికాదని ఆయన సూచించారు. మున్సిపల్ కౌన్సికలర్లు స్థానిక సమస్యలను మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకొని వచ్చారు. కొన్ని సమస్యలను వచ్చే కౌన్సిల్‌లో పొందుపరుస్తామని, కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని సూచించారు. అలాగే వీధి లైట్ల కోసం ఖర్చు చేసిన బిల్లు సుమారు రూ. 5 లక్షలు ఉండడంతో ఆ బిల్లును ఒక్కసారి పునఃపరిశీలించాలని చైర్మన్ మున్సిపల్ అధికారులకు సూచించారు. ఎజెండాలోని అంశాలను మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లు చదివి వినిపించారు. అలాగే కౌన్సిలర్లు అడిగిన సమస్యలకు పరిష్కార మార్గం కూడా చూపించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

పట్టణ నిఘా విభాగానికి సహకరించాలని వినతి



మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావుకు వినతి పత్రం అందజేస్తున్న పట్టణ సీఐ ఆంజనేయులు

పిడుగురాళ్ల: పట్టణ నిఘా విభాగానికి సహకరించాలని పట్టణ సీఐ పీవీ ఆంజనేయులు మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావుకు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. పట్టణంలో ప్రస్తుతం 16 సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నాయని, అయితే పట్టణం మరింత నిఘా విభాగం అభివృద్ధి చేసేందుకు 30 పాయింట్లను గుర్తించడం జరిగిందన్నారు. ఈ 30 ప్రాంతాలలో హై క్వాలిటీ ఉన్న సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే పట్టణంలో ఎక్కడా ఏ ప్రాంతంలో ఘటనలు జరిగినా దొంగను పట్టుకునే అవకాశం సులభతరం అవుతుందని తెలియజేశారు. ఈ క్రమంలోనే మన పిడుగురాళ్ల పట్టణంలో నిఘా విభాగం పెంచేందుకు మున్సిపల్ కార్యాలయానికి కానీ, దాతల సహకారం నుంచి కానీ సీసీ కెమెరాలను అందిస్తే అభివృద్ధికి తోడ్పడిన వారు అవుతారని ఈ సందర్భంగా సీఐ వివరించారు. అందుకు గాను మున్సిపల్ చైర్మన్ స్పందించి వాటి విలువలను అంచనా వేసి మున్సిపల్ కార్యాలయం నుంచి, దాతల నుంచి కానీ సాధ్యమైనంత వరకు సహకరిస్తామని సీఐ పీవీ ఆంజనేయులకు చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లు, మునిసపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడి నిందలు వేయడం సరికాదు



మాట్లాడుతున్న సర్పంచ్ జంగా సురేష్

దాచేపల్లి: గామాలపాడు పంచాయతీ సెక్రెటరీగా గతంలో పనిచేసిన పప్పుల విజయ్‌కుమార్ అవినీతికి పాల్పడినట్లు అధికారులే చెప్పారని, అవినీతికి పాల్పడిన విజయ్‌కుమార్ తమ పై నిందలు వేయడం సరికాదని సర్పంచ్ జంగా సురేష్ అన్నారు. శనివారం గామాలపాడు సచివాలయంలో విలేకరుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. విజయ్‌కుమార్ చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. విజయ్‌కుమార్ చదువుకున్న వ్యక్తి, సామాజిక స్పృహ ఉందనే ఆలోచనతో పంచాయతీ సెక్రెటరీగా గామాలపాడుకు తీసుకొచ్చామని, కానీ అధికారాన్ని అడ్డం పెట్టుకుని విజయ్‌కుమార్ అవినీతికి పాల్పడినట్లు ఆ శాఖాధికారులు చేపట్టిన విచారణలో తేలిందని సర్పంచ్ జంగా సురేష్ చెప్పారు. ఈఓపీఆర్డి విచారణ చేపట్టి రూ. 22 లక్షలకు పైగా పంచాయతీ నిధులను విజయ్ కుమార్ వ్యక్తిగతానికి వాడుకున్నట్లు అధికారులే తేల్చారని, విజయ్‌కుమార్ అవినీతికి పాల్పడినట్లు తేలటంతో జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారని ఆయన గుర్తు చేశారు.

డ్వాక్రా గ్రూపు మెప్మా అర్బన్ మార్ట్స్



పిడుగురాళ్ల మెప్మా కార్యాలయం ఏర్పాటు చేసిన అర్బన్ మార్ట్స్

పిడుగురాళ్ల: డ్వాక్రా గ్రూపు సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని అందిస్తుంది. ఈ క్రమంలోనే పిడుగురాళ్ల మెప్మా కార్యాలయం వద్ద శనివారం మెప్మా అర్బన్ మార్ట్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ మార్ట్స్‌లో 37 స్టాల్స్‌ను మహిళలు ఏర్పాటు చేశారు. ఇందులో మహిళలు తయారు చేసిన వంటకాలు, చేతి వృత్తి తయారు చేసిన వస్త్రాలు, ఎంబ్రాయిడింగ్ వంటి పలు రకాల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. డ్వాక్రా మహిళలు తయారు చేసిన వస్తువులు, పిండి వంటలు బాగున్నాయని, మెప్మా సీఎంఎం శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో మెప్మా సీఈవోలు శ్రీనివాసరావు, బాలాంజనేయులు, ఆర్పీలు, డ్వాక్రా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.